విశాలాంధ్ర కృష్ణా జిల్లా

నేడు రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గన్నవరం: ఈనెల 15న గన్నవరం రిటైడ్ ఉద్యోగుల భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అవుటపల్లి మోహనరావు తెలిపారు. విజయవాడ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు, కృష్ణ సాయి దంతవైద్యశాల వైద్యులు, ఈఎన్‌టీ వినికిడికి సంబంధించిన డాక్టర్లు వచ్చి, పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. రిటర్డ్ ఉద్యోగులు తమ ఐడీ కార్డును తీసుకొని రావాలని సూచించారు. ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. బీ కొటేశ్వరరావు, షేక్ ఆదాంపల్లి సాహెబ్, బీవీ కృష్ణారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దేవాలయాల్లో ఘనంగా శాకంబరీ ఉత్సవాలు

విశాలాంధ్ర-గుడివాడ: అనేక దేవాలయలలో శాకంబరి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయం, విజయదుర్గ అమ్మవారి దేవాలయలో శాఖంబరి ఉత్సవాలను దేవాలయం కమిటి సభ్యుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లను వివిధ రకాల కూరగాయాలతో అలంకరించారు. అఖరి శుక్రవారం కావడంతో భక్తులు బారులు తీరారు.

టీడీపీ మహాశక్తికి తెలుగు మహిళలు

విశాలాంధ్ర-గుడివాడ: జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతి లోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో జరిగే మహాశక్తి కార్యక్రమానికి శుక్రవారం గుడివాడ నుంచి టీడీపీకి చెందిన మహిళాల అధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపీ మహిళ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అదేశాల మేరకు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే మహాశక్తి కార్యక్రమానికి భారీగా తెలుగు మహిళలు రావడం అభినందనీయమన్నారు.

ప్రమాద సూచికలు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-గుడివాడ: స్థానిక గుడివాడ-కంకిపాడు రోడ్లో కల్వర్టు స్లాబ్‌కి పెద్ద గుంట పడటంతో వాహనాలు ఆ గుంటలో పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, అధికారుల ఇప్పటికైన కళ్ళు తెరచి కనీసం ప్రమాద సూచికైన ఏర్పాటు చేయాలని జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) కోరారు. శుక్రవారం విజయవాడ-కంకిపాడు రోడ్డులో ఉన్న కల్వర్టుకు పెద్ద రంధ్రం పడడంతో వాహనదారులు, జనసేన నాయకుడు ఆర్కే బారికేడ్ ఏర్పాటు చేశారు. మున్సిపల్ అధికారులు వెంటనే రోడ్డుని మరమ్మతులు చేయలని కోరారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గుడివాడ: విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన నందివాడ మండలంలోని చోటు చేసుకుంది. శుక్రవారం నందివాడ మండలంలోని రుద్రపాక శివారు గోపాలపురానికి చెందిన దుంపల పెద్దిరాజు(57) శుక్రవారం ఇంట్లోని మోటర్ వేసేందుకు స్విచ్ ఆన్ చేయగా విద్యుత్ షాక్‌కు గురైనట్టు ఆయన కుమారుడు నాగరాజు తెలిపాడు. 108లో గుడివాడ ప్రభుత్వం ఏరియా ఆస్పత్రిక తీసుకెళ్లారు. తన తండ్రి పెద్దిరాజు మృతి చెందినట్లు తెలపడంతో పోస్టుమాస్టర్ నిర్వహించారు. నందివాడ పోలీసులు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రథయాత్రకు తరలిన నాయకులు

విశాలాంధ్ర-పెదపారుపూడి: పామర్రులో మంటాడు నుంచి ప్రారంభమైన భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్రకు పెదపారుపూడి మండలం నుంచి టీడీపీ నాయకులు యలమర్రులో సమావేశమై అక్కడనుండి బస్సు యాత్రకు వెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు జండా ఊపి శుక్రవారం బయలుదేరి వెళ్లారు. యలమర్రు సర్పంచ్ కొల్లూరు అనూష, టిడిపి మహిళా విభాగం మండల నాయకురాలు నత్తవాణి, నాయకులు సురపునేని వెంకట సత్యనారాయణ, చెరుకూరి విజయ్ కుమార్, కలపాల కిషోర్, దానబోయిన వెంకట్ నారాయణ, భోగం రామారావు, సజ్జ శివకుమార్, జాస్తి రామచంద్రరావు, దూళ జమ్మి బాబు, చందులూరి విజయశంకర్, కూచిపూడి సుబ్బయ్య పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన రోజా

విశాలాంధ్ర-పెదపారుపూడి: పామర్రు నియోజకవర్గ కేంద్రంలో గుడివాడ రోడ్డు లోని పామర్రు ఒకటవ సచివాలయమును కృష్ణా జిల్లా ఇన్చార్జ్ మంత్రి, ఆర్కే రోజా పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సచివాలయమును శుక్రవారం మంత్రి ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి విషయమై మంత్రి కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజబాబు అధ్యక్షతన స్థానిక కల్యాణమండపంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పెదపారుపూడి మండలానికి చెందిన ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీటీసీ వేమూరి మోహన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, నియోజకవర్గస్థాయి అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదపారుపూడి: ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య అధ్యక్షతన విజయవాడ ప్రెస్ క్లబ్లో శనివారం సభ జరగనున్నట్టు సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశమునకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మొక్కల పంపిణీ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మచిలీపట్నం: సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మొక్కలు పంపిణీ కార్యక్రమం చేయనున్నట్లు రాళ్లపల్లి లక్ష్మణ స్వామి (చిన్నపురం డాక్టర్) తెలిపారు. శుక్రవారం స్థానిక జైహింద్ హైస్కూల్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మొక్కలను పంపిణీ చేయడం చాలా ఆనందాన్ని ఇస్తుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు మొక్క లు పెంచాలని మొక్కలు పెంచడం వల్ల ముందు తరాల వారికి ఎంతో ఉపకరిస్తుందని ఆయన వెల్లడించారు. ఈనెల 16 వ తేదీ ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు జైహింద్ హైస్కూల్ ఆవరణంలో మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ భాషా మాట్లాడుతూఇంటికో మొక్క ప్రతి పౌరుని బాధ్యత అనే నినాదంతో మేమందరం ముందుకెళ్తున్నామని ఒకరోజు సహాయ సహకారాలు అందించాలని చిన్నపురం డాక్టర్ 30వేల మొక్కలను వితరణగా ఇవ్వడం చాలా గొప్ప విషయం అన్నారు. జైహింద్ హైస్కూల్ హెచ్ ఎం ఎన్ వి ఎస్ సూర్యనారాయణ , సహాయ ఫౌండేషన్ మచిలీపట్నం కో ఆర్డినేటర్ బొమ్మిడి స్వామీ, ప్రముఖ ఆర్ ఎం పి వైద్యులు అబ్బాస్,కాగిత సాంబ, మహిళా ప్రతినిధులు నూర్జహాన్,ఖైరున్నిసా, తోట విజయలక్ష్మి, జై హింద్ హైస్కూల్ ఉపాధ్యాయులు, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా తయారీకి సిద్ధమవ్వాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం: స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి సంసిద్ధం కావాలని, ఈనెల 21వ తేదీ నుండి ఓటర్ల పరిశీలన కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు బిఎల్‌ఓ లను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం శాసనసభ నియోజకవర్గం బూత్ స్థాయి అధికారులుగా నియమితులైన వార్డు సచివాలయ సిబ్బందికి ఓటర్ల జాబితా తయారీపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా ముఖ్యమని ఓటు హక్కు ఎంతో కీలకమని ఇందుకోసం ఓటు నమోదు కార్యక్రమం పక్కాగా చేపట్టాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీ నుండి వచ్చే ఆగస్టు నెల 21వ తేదీ వరకు ఇంటింటికి తిరిగి ఓటరు పరిశీలన కార్యక్రమం పక్కాగా చేపట్టాలన్నారు. పురాతన పురపాలక సంఘంగా దేశంలోనే మచిలీపట్నానికి ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. అటువంటి చోట అధికారులు సిబ్బంది ఓటర్ల జాబితా తయారీలో సరిగా పనిచేయడం లేదని ఆరోపణలు వచ్చాయన్నారు మొదటిసారి సాధారణ ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారని చాలా జాగ్రత్తగా శ్రద్ధగా విధులు నిర్వహించాలన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం కొన్ని రకాల యాప్ల తో సాంకేతిక పరిజ్ఞానం మరింత పెరిగిందన్నారు. ఎవరైనా కొంతమంది వ్యక్తుల ప్రలోభాలకు ఒత్తిళ్లకు లొంగి తప్పుగా ఓటర్ల నమోదు చేయరాదన్నారు. ఉద్దేశపూర్వకంగా ఏ ఒక్క ఓటర్ని ఓటర్ల జాబితా నుండి తొలగించరాదన్నారు. ఎవరైనా చెడ్డ ఉద్దేశంతో ఎలాంటి ఆధారాలు లేకుండా ఓటర్ల జాబితా నుండి ఓటర్లను తొలగిస్తే పరిశీలన జరిపాక వాస్తవమని తేలితే బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు సంబంధిత ఎన్నికల యాప్ల ఎవరు తెరిచారు ఎవరు దాన్ని ఉపయోగించారు అనే విషయం స్పష్టంగా తెలుస్తుందని ఒకసారి యాప్ లో లాగిన్ అయితే పూర్తి బాధ్యత వారిదేనని స్పష్టం చేశారు సమాజంలో ప్రస్తుతం అందరూ చాలావరకు చదువుకొని ఎంతో అప్రమత్తంగా ఉన్నారన్నారు. ఎటువంటి ఆరోపణలకు తావివ్వకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. ప్రతిరోజు కొంత సమయం కేటాయించుకుని కొన్ని ఇల్లు చొప్పున ఓటర్ల పరిశీలన చేపట్టాలన్నారు ఫారం 6,7,8 క్లేయిములు చాలా ముఖ్యమని వాటిని ఓటర్ల నుండి స్వీకరించాలన్నారు ఎవరంటే వారిని ఓటర్లుగా నమోదు చేయరాదని అర్హులైన వారిని నమోదు చేయాలని ఓటర్లు-జనాభా నిష్పత్తిలో ఏమాత్రం తేడా రాకూడదని స్పష్టం చేశారు. ఎక్కడైనా తేడా వస్తే మరల వాటిపై పరిశీలన చేపట్టి తప్పు చేసిన బాధ్యులకు ఛార్జ్ మెమో జారీ చేస్తామని పరిస్థితి తీవ్రంగా ఉంటే ఉద్యోగం నుంచి తొలగించడం కూడా జరుగుతుందని హెచ్చరించారు. గతంలోని సమస్యలు మరలా ఉత్పన్నం కాకుండా సూక్ష్మస్థాయిలో ఓటర్లు-జనాభా నిష్పత్తిని ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో మచిలీపట్నం ఆర్డిఓ ఐ కిషోర్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, తహసిల్దార్ శ్రీ విద్య వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు రక్ష... జగనన్న సురక్ష

విశాలాంధ్ర-బంటుమిల్లి: అర్హులైన నిరుపేదలకు రక్షణ కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి అవసరమైన ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను అందజేయటం జరుగుతుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. మండల పరిదిలోని బంటుమిల్లి 2, సాతులూరు గ్రామ సచివాలయలలో తహశీల్దారు ఎం సత్యనారాయణ, ఎంపీడీఓ స్వర్ణభారతి అధ్వర్యంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. బంటుమిల్లి 2 సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పాల్గొని మాట్లడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలందరికి మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు పొందుతున్న అర్హులతో పాటు ఇంకా లబ్ధిపొందని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు . ఈ కార్యక్రమానికి గానూ మండల స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పటుచేసి సమస్యలు తెలుసుకోవడం ,పెండింగులో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి అర్హులైన వారికి ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను అందజేసి అభివృద్ధి పథకాలకు అర్హుల్ని చేయడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. అనంతరం అర్హులైన 450 మందికి బంటుమిల్లి గ్రామ సర్పంచి వెంట్రప్రగడ కృష్ణవేణి ,సాతులూరు సచివాలయంలో అర్హులైన 92 మందికి సర్పంచి గొల్ల బాలస్వామి చేతుల మీదుగా ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలివెల చినబాబు ,జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ ,వైస్ ఎంపిపి ఒడిమె చిన్నారిబాబు ,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు ,వైసిపి మండల పార్టీ అధ్యక్షులు మలిశెట్టి రాజబాబు ,మట్ట నాగబాబు ,డిప్యూటీ తహశీల్దారు కట్ట రాంసాయి ,ఇంచార్జ్ ఐఓపిఆర్డీ దాసరి శ్రీనివాసరావు, కార్యదర్శిలు ఎం శివకుమారి, బొల్లా వెంకన్న ,మండల సచివాలయాల కన్వీనర్ కొప్పర్తి సుబ్బారావు,స్నానం మహేష్, కందుల నాగేశ్వరరావు , పెపెటి వీరబాబు ,బొమ్మిడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మందకొడిగా సార్వా నాట్లు

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలో సార్వా నాట్లు పలచగా నడుస్తున్నాయని రైతులు చెబుతున్నారు. జూన్‌లో నారుమళ్లు పోసినా వేసవి దెబ్బకు ఎంత బోరు నీరు వాడినా నారు ఎపుగా రాలేదని ఈలోపు నైరుతి రుతుపవనాల ఆగమనంతో వర్షాలు భారీగా కురవగా, చేలల్లో నీరు నిలచి పోవడంతో రైతుకు అగమగోచర్యంగా ఉందని కూడేరుకు చెందిన రైతు వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలో సుమారు 12000 ఎకరాల మాగాణి ఉండగా, ప్రస్తుతం 3వేల ఎకరాల్లో నాట్లు సరిగా పడలేదని రైతులు అంటున్నారు. హనుమంతపురం, ఐనంపూడి, అగినపర్రు, మేడూరు, పెనుమత్స, చోరగుడి, ముళ్ళపూడి తదితర గ్రామాల్లో ఎడజల్లటం వల్ల వర్షాలకు దెబ్బతింటుందేమోనని ఆందోళన చెందుతున్నారు. ఈ సంవత్సరం ఎంటీసీ 1061, 1318, రకాలతో పాటు స్వర్ణ రకం కొంతమంది రైతులు సాగు చేస్తున్నారు. ఇతర గ్రామాల నుంచి ఆటోలపై కూలీలకు ఎకరానికి ప్రస్తుతం నారు తీసినందుకు నాటు వేసినందుకు రూ.4వేలు వసూలు చేస్తున్నారని నరసింహారావు అనే రైతు తెలిపారు. అధికారులు మాత్రం రైతుల పంట సాగుకు కావాల్సిన ఎరువులు పురుగు నివారణ మందులు రైతు భరోసా కేంద్రాల్లో ఉన్నాయని, రైతు బడి ద్వారా పైరుకు కావాల్సిన జాగ్రత్తలు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మిగులు భూములు దళితులకు పంచాలి

విశాలాంధ్ర-గుడివాడ: ప్రభుత్వం గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మిగులు భూములను దళితులకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.రఘు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కామేడ్ సందరయ్య భవనంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. డివిజన్ కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా ప్రభుత్వ భవనాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం: జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల కింద చేపట్టిన నూతన గ్రామ/వార్డు సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్‌ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాలను ప్రభుత్వం సూచించిన నిర్ణీత గడువులోగా పూర్తిచేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి శుక్రవారం వెలగపూడి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతి, వైద్య ఆరోగ్యశాఖ, జగనన్న విద్యా కానుక, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, నాడు నేడు, స్త్రీ, శిశు సంక్షేమ, జగనన్నకు చెబుదాం, ఆడుదాం ఆంధ్ర తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ను కలెక్టరేట్ బంగ్లా నుండి పాల్గొని, జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల కింద చేపట్టిన నూతన గ్రామ/వార్డు సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వై.ఎస్.ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాల పురోగతిని వివరిస్తూ ప్రభుత్వం సూచించిన నిర్ణీత గడువులోగా పూర్తిచేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. డీఈఓ తాహేరా సుల్తానా, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్ ఝాన్సీ లక్ష్మి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ యాత్రకు ఘనస్వాగతం

విశాలాంధ్ర-కూచిపూడి: పామర్రు నియోజకవర్గంలో టీడీపీ శుక్రవారం నిర్వహించిన భవిష్యత్ గ్యారంటీ చైతన్య రథయాత్ర మొవ్వ మండలం లోని అవురి పూడిలో మండల, గ్రామ నాయకులు స్వాగతించారు. అవురి పూడి, పాలంకి పాడు, కోసూరు, పెదముత్తేవి, కొండ వరం, మూల పాలెం, మొవ్వ, కూచిపూడి, బార్లపూడి లమీదుగా పవన మొక్కల మండలం లోకి ప్రవేశించింది. కోసూరు కూచిపూడి మొవ్వ గ్రామాలలో ఆ నాయకులకు ఘనస్వాగ తాలు లభించాయి. ఈ సందర్భంగా పలు గ్రామాలలో అంబేద్కర్, జగజీవన్ రామ్, అల్లూరి సీతారామరాజు, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మొవ్వ విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు

విశాలాంధ్ర-కూచిపూడి: 2022-23 విద్యా సంవత్సరంలో పదోతరగతి ఆయా పాఠశాలల్లో ప్రథమ స్థానం సాధించిన ఇద్దరు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీట్లు లభించాయి. ఈమేరకు ఆయా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బండి రమాదేవి (కాజ), సీహెచ్ వి సుబ్రహ్మణ్యేశ్వర రావు (భట్ల పెనుమర్రు) శుక్రవారం విలేకరులకు తెలిపారు. కాజ హైస్కూల్ నుంచి షేక్ మస్తాన్ అలీ నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో, భట్లపెనుమర్రు హైస్కూల్ విద్యార్థిని సుంకర నాగ అక్షయ ట్రిపుల్ ఐటీ ఒంగోలు క్యాంపస్‌లో సీట్లు లభించాయి. వీరిద్దరిని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. వీరిద్దరూ కూడా పదవ తరగతిలో మండల స్థాయిలో వరస మొదటి రెండు స్థానాలు సాధించుకున్నారు.

పేద వర్గాలకు జగనన్న సురక్ష ఉపయోగం

విశాలాంధ్ర-కూచిపూడి: జగనన్న సురక్ష ద్వారా పేద వర్గాలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా గ్రామ సభ ద్వారా సచివాలయాలలో 11 రకాల ధ్రువపత్రాలు పంపిణీ చేయడం శుభపరిణామమని కృష్ణాజిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు గోగినేని పెరుమాళ్ళు పేర్కొన్నారు. ఆయా సచివాలయాలవాలంటీర్లు లబ్ధిదారుల ఇండ్లకు వచ్చి వారికి అవసరమైన ధృవపత్రాలను పూర్తిచేసి వీఆర్వో తో సంతకాలు చేయించుకొని అనంతరం తాసిల్దార్ చేసిన డిజిటల్ సంతకంతో కూడిన ధ్రువపత్రాలను కేవలం వారం రోజులలో ఒకేసారి ఏ విధమైన వ్యయప్రయాసలోను కాకుండా ఉచితంగా వందలాది మందికి మంజూరు చేసిన ఘనత జగనన్న సురక్షకే దక్కిందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ పెనుమూడి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ డొక్కు భూలక్ష్మి, ఈవో పి ఆర్ డి వీర్ల సీతారామరాజు, డిప్యూటీ తాసిల్దార్ గోపాలరావు, పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఎం.ఎన్. ఎస్. మూర్తి, గృహసారధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 169 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

ద్విచక్ర వాహన దొంగల అరెస్టు

విశాలాంధ్ర-బంటుమిల్లి: చిన్న తీగ లాగితే డొంకంతా కదిలినట్లు బంటుమిల్లి పోలీసులు వాహనాలు చెకింగ్ చేస్తున్న సమయంలో అనుమానస్పదంగా ఉన్న వాహనాన్ని విచారణ చేస్తే వివిధ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్‌గా నమోదైన పలు ద్విచక్ర వాహనాలు భారీగా బయటపడ్డాయి. వివరాల్లోకెళ్తే మచిలీపట్నం డి.ఎస్.పి వై మాధవరెడ్డి బంటుమిల్లి పోలీస్ స్టేషన్ లో శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో 27 ద్విచక్ర వాహనాల రికవరీ గురించి తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాధవరెడ్డి మాట్లాడుతూ బంటుమిల్లి పోలీస్ స్టేషన్ వారు సాధారణంగా మోటార్ వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఐదుగురు వ్యక్తులు నెంబర్ ప్లేట్ మరియు సరైన ధ్రువ పత్రాలు లేని రెండు వాహనాలతో అనుమానస్పదంగా తిరుగుతున్నారు. దీంతో వారిని విచారణ చేయగా చాలా వాహనాలు మిస్ అయ్యాయని గుర్తించామని వాటిని చోరీ వ్యక్తులను అదుపులోకి తీసుకుని విషయం రాబట్టామని తెలిపారు. ఈ కేసును అత్యంత చాక చక్యంగా చేదించి భారీగా రికవరీ చేసిన బంటుమిల్లి ఎస్ఐ అయినవిల్లి పైడి బాబు, సర్కిల్ ఆఫీస్ నందు ఏఎస్ఐ ప్రసాద్, మంటిమిల్లి స్టేషన్ కానిస్టేబుల్స్ పి హరిబాబు (పిసి నెంబర్ 841), ఎండి యూనస్ (పిసి 271), బి జనార్దన్ (పిసి2517), జీప్ డ్రైవర్ హెూంగార్డ్ ఎం వెంకన్న లను జిల్లా ఎస్పీ జాషువా ప్రత్యేకంగా అభినందించి రివార్డు ఇచ్చామని డీఎస్పీ వివరించారు. పెడన సీఐ ఎస్ ప్రసన్న వీరయ్య గౌడ్, ఎస్సై పైడి బాబు, ఏఎస్ఐ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

బస్సుయాత్ర విజయవంతం చేయండి

విశాలాంధ్ర-చల్లపల్లి: టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర 15వ తేదీ శనివారం అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రవేశించనుందనీ, బస్సుయాత్రను విజయవంతం చేయాలని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్టీఆర్ పార్కులో చల్లపల్లి మండల టీడీపీ సమావేశం శుక్రవారం జరుగ్గా, వెంకట్రామ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. శనివారం ఉదయం 9గంటలకు ఘంటసాల మండలం శ్రీకాకుళంలోకి బస్సుయాత్ర ప్రవేశిస్తుందనీ, కొడాలి మీదుగా ఘంటసాల, రామానగరం మీదుగా చల్లపల్లి, చల్లపల్లి నుంచీ మధ్యాహ్నం మోపిదేవి, భోజన విరామం అనంతరం అక్కడ నుంచీ పులిగడ్డ మీదుగా అవనిగడ్డకు చేరుతుందన్నారు. అవనిగడ్డ సెంటరులో బహిరంగ సభ జరుగుతుందన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు పెద్దఎత్తున పాల్గొని బస్సుయాత్రను జయప్రదం చేయాలన్నారు. శనివారం ఉదయం శ్రీకాకుళం వద్దకు పార్టీశ్రేణులు తరలిరావాలన్నారు. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, షేక్ నబీఘోరీ, పార్టీనేతలు జల్లూరి ప్రసాద్, మోర్ల ప్రసాద్, రావి చిట్టి, నిడమానూరి దిలీప్ కుమార్, తాతినేని సాయి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వైసీపీ ప్రభుత్వం శాపం

విశాలాంధ్ర-గుడివాడ: కష్టపడి చెమటోడ్చిన రైతులకు వైసీపీ ప్రభుత్వం శాపంగా తయారైందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం గుడ్లవల్లేరు మండలంలోని చిన్నగొన్నూరు సమీపంలో సిబి కెనాల్, సీతదేవి చానల్ వద్ద గండి పడి కొతకు గురైన సుమారు 150ఎకరాలు పొలాలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాయిన పుష్పావతి, స్థానిక రైతు చిట్టిబాబుతో కలసి రావి గండి పడిన పొలా లను పరిశీలించారు. గుడివాడ అభివృద్ధికి ఇన్ని కోట్లు తెచ్చాను అది తీసుకు వచ్చింది నేనే అని షోలు చేసే మాజీ మంత్రి కొడాలి నాని రైతులకు చేసింది ఏమి లేదన్నారు. గుడివాడ నియోజకవర్గంలో రైతులు, కష్టపడే కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని కొడాలి నాని రాష్ట్రస్థాయిలో ఏది జరిగిన తగుదునమ్మ అన్న చందనంగా తయారు అయ్యే వ్యక్తి ఏమైయి పోయాడని ప్రశ్నించారు. వేసవి లో కాల్వగట్లకు మర్మత్తులు చేయవలసిన అధికారులు కొడాలి భినామీలు ఏ విధంగా మట్టిని తరలించుకు పోతున్నారని చూడడం తప్ప కాల్వలకు రక్షణ కల్పించలేదని విమర్శించారు. వెంటనే సంబధిత అధికారులు గండి పడిన కాల్వకు పనులు చేసి రైతులను ఆదుకోవలన్నారు. లేని పక్షంలో టిడిపి అధ్వర్యంలో రైతు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

జగన్ పాలనకు త్వరలో చరమగీతం: వర్ల

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని, జగన్ పాలనకు ప్రజలు చరమ గీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని పామర్రు టీడీపీ ఇన్‌చార్జి వర్ల కుమార రాజా అన్నారు. శుక్రవారం మంటాడ నుంచి ప్రారంభమైన భవిష్యత్ గ్యారంటీ బస్సు రథయాత్ర పామర్రు, నిమ్మకూరు, కోసూరు, మొవ్వ, కూచిపూడి, కృష్ణాపురం, వీరంకిలాకు, కపిలేశ్వరపురం చేరుకుంటుందన్నారు. సీఎం జగన్ రాష్ట్ర ప్రజల పట్ల కపట ప్రేమ చూపుతున్నారని రాజా విమర్శించారు. పోలీస్ వ్యవస్థ తన సొంతానికి వాడుకుంటున్న ఏకైక జగన్ ఒక్కరేనన్నారు. మంటాడలో రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టీడీపీ సీనియర్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులపై గ్రోమోర్ స్టోర్ మేనేజర్స్‌కు శిక్షణ

విశాలాంధ్ర-ఘంటసాల: ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వరి పంట సాగులో అధిక దిగుబడులకు మేలైన యాజమాన్య పద్ధతుల పై కోర్ మండల్ మన గ్రోమోర్ స్టోర్ మేనేజర్స్ సంస్థకు కేవికె శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్.వెంకటలక్ష్మి శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ వరి విత్తన మోతాదు, విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం, దిగుబడులు గురించి వివరించడం జరిగింది. కేవికె ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీలత మాట్లాడుతూ కేవికెలో జరిగే వివిధ అంశాలను గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. కేవికె విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బి.నవీన్ మాట్లాడుతూ రైతు ఉత్పాదక సంఘాలు ప్రస్తుత సహజ మార్పును బట్టి రైతు ఆలోచన విధానాలను వివరించడం జరిగింది. జోనల్ మేనేజర్ యం.సురేష్, జోనల్ హెచ్ ఆర్ షణ్ముక్, మార్కెటింగ్ మేనేజర్ ఎస్.బాసు ప్రకాష్, జోనల్ ట్రేడర్ డాక్టర్ కె.అనిల్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్స్ పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విజయవాద(కృష్ణలంక): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కృష్ణలంక 20వ డివిజన్‌కు చెందిన బండిరెడ్డి రామ బ్రహ్మం వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు నియోజక వర్గంలోని అశోక్‌నగర్ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆఫీసు కో-ఆర్డినేటర్ గద్దె రమేష్‌కుమార్, రామబ్రహ్మం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

LOST OF PASSPORT

I, **Kureti Venugopal, S/o. Srinivasa Rao,** R/o. # 2-107, Pedayadara, Machilipatnam, Krishna Dist. - 521 001, A.P. I have lost my **Original Passport bearing No. H3349955** issued on **17-03-2009** and expiring on **16-03-2019** and same was lost on **06-07-2023,** while I am travelling from Municipal Employee Colony to Christurajpuram by Auto. I, found that **my Original Passport was misplaced.** I, searched a lot but not found. So, I, request the General Public, If any one found my passport please inform the same in above said address.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు జమ్మవరం విద్యార్థి

విశాలాంధ్ర-వీరులపాడు: శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు వీరులపాడు మండలం జమ్మవరానికి చెందిన విద్యార్థి మంగళపూడి వంశీ ఎంపికయ్యాడు. వంశీ జమ్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించాడు. తమ స్కూలుకు చెందిన విద్యార్థి ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం తమకు ఎంతో ఆనందంగా ఉన్నట్లు జమ్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఉమా భారతి, ఇతర ఉపాధ్యాయులు వంశీని అభినందించారు.

శాకంబరిగా కనకమహాలక్ష్మి

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ మండలం పల్లగిరి గట్టుపై వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి కనకదుర్గ జ్ఞాన సరస్వతి అమ్మవార్ల త్రిశక్తి పీఠంలో ఆషాఢ మాసం శుక్రవారం శాకంబరీ దేవిగా భక్తు లకు దర్శనమిచ్చారు.అనేక రకాల ఆకుకూరలు, కూరగాయలతో అమ్మవారిని అలంకరించి కుంకు మార్చన చేశారు. భక్తులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు పట్టాలివ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ: భుక్తి కోసం భూమి కావాలని పేదలందరు ఏకమై ధనికుల కబ్జాలో ఉన్న అసైన్డ్ భూములను స్వాధీనపర్చుకొని 15 సంవత్సరాలుగా అనుభవిస్తున్న ఆ పేదలకు తక్షణమే పట్టాలివ్వాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. తమ సాగులో ఉన్న అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌తో మైలవరం నియోజకవర్గం చెవుటూరులోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బలహీనవర్గాలకు చెందిన నిరుపేద మహిళలు శుక్రవారం చెవుటూరు నుంచి మండల కేంద్రమైన జి.కొండూరు తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. దీనికి కోటేశ్వరరావు నాయకత్వం వహించారు. పేదల స్వాధీనంలో ఉన్న భూములకు పట్టాలను సాధించే వరకు పట్టుదలతో ముఖ్యంగా పేద మహిళలు ఉద్యమించి సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ భూములపై కన్నేసిన కొంతమంది ఇవే భూములను మరోలా కబ్జా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏమాత్రం ఏమరపాటు లేకుండా జాగ్రత్తగా సాగు భూములను రక్షించుకోవాలని సూచించారు. సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుద్దే రమేష్, సీపీఐ జి.కొండూరు మండల కార్యదర్శి గూడూరు శ్రీనివాసరెడ్డి కోటేశ్వరరావుతో పాటు కార్యక్రమానికి నాయకత్వం వహించారు. చెవుటూరు గ్రామానికి చెందిన పేద మహిళలు, పురుషులు ప్రతిఒక్కరూ ఎర్రజెండా చేతబట్టి తమ సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలని, సీపీఐ జిందాబాద్, వ్యవసాయ కార్మిక సంఘం వర్ధిల్లాలి, భూ ఉద్యమాలు జయప్రదం కావాలని, పేదల ఐక్యత వర్ధిల్లాలి అనే పెద్దపెట్టున నినాదాలతో ఐదు కిలోమీటర్లు కాలినడకన తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ధర్నా చేసిన అనంతరం తహసీల్దార్ ఆర్‌వీవీ రోహిణిదేవి కార్యాలయం నుంచి బయట ప్రజల వద్దకు వచ్చి వినతి పత్రాన్ని స్వీకరించారు. కోటేశ్వరరావు ప్రజల సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ ఈ సమస్యను తప్పనిసరిగా పరిశీలించి న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గుంజా నర్సమ్మ, తిరుపతి పెద రమణ, దూరు యేసమ్మ, గురివిందపల్లి ఆదిమ్మ, షేక్ బడేబి, దూరు దావీదు, లింగాల చింతయ్య, వల్లాగి శ్రీను, వీసం సత్యనారాయణ, రమేష్ తదితరులు నాయకత్వం వహించారు.

సాగునీరు అందక ఆయకట్టు రైతుల ఆందోళన

విశాలాంధ్ర-తిరువూరు: తెలంగాణ పడమటి వాగుపై నిర్మించిన రాకట్టు సప్లయ్ ఛానల్ నిర్వహణ లోపం కారణంగా సాగునీరు సక్రమంగా అందకపోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారని సీపీఐ తిరువూరు నియోజకవర్గ పార్టీ నాయకులు ఆరోపించారు. తిరువూరు మండలంలోని ఏడు చెరువులకు సాగునీరు అందించే రాకట్టు సప్లై ఛానల్ ను సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేసామని చెప్పుకుంటున్న వైయస్సార్సీపీ ప్రభుత్వం ఆనకట్టల నిర్మాణం, కాలువల పనులను పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వైయస్సార్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పెద్దపీట వేసిందని చెబుతూ అధికారంలోకి వచ్చాక మాటలు కోటలు దాటుతున్నాయి గాని చేతలు మాత్రం గడప కూడా దాటడం లేదు అనడానికి రాకట్టు సప్లయ్ ఛానల్ ఇందుకు నిదర్శనమని ఆయన తెలిపారు. రాకెట్ ఛానల్ కాలువ మట్టి పూడికలు తీయటంలో, కాలువలో ముళ్ళ చెట్లు, దట్టంగా పెరిగిన ముళ్ళ పొదలు సాగునీరు సరఫరాకు ఆటంకంగా మారాయని, వీటిని తొలగించడంలో అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు ధ్వజమెత్తారు. కాలువ కింద సాగవుతున్న ఆయకట్టు రైతుల కమిటీ అధికార పార్టీ నాయకుడు కూడా ఈ సమస్య పట్ల స్పందించకపోవడం గమనార్హమని, కాలవ కిందన ఉన్నటువంటి వేలాది ఎకరములు సాగు చేసుకునే రైతులు, దివంగత మార్కెట్ చైర్మన్ కంచి రామారావు తనయుడు రఘు ప్రవీణ్ చొరవతో సొంత డబ్బులు వెచ్చించి జేసీబీతో కాలువ పూడికతీత, ముళ్ళ కంపల తొలగింపు పనులు చేపట్టే దుస్థితి దాపురించిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక పాలకవర్గ పెద్దలు చొరవ తీసుకొని కాలువ పూడిక తీసే పనులు చేపట్టాలని సిపిఐ పార్టీ ప్రతినిధి వర్గం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలోసీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, కమిటీ సభ్యుడు పల్లపు మురళి తదితరులు పాల్గొన్నారు.

రోజాను కలిసిన మొవ్వ వైసీపీ నేతలు

విశాలాంధ్ర- కూచిపూడి: నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో సచివాలయ భవన ప్రారంభానికి శుక్రవారం విచ్చేసిన సాంస్కృతిక శాఖ మంత్రి, కృష్ణాజిల్లా ఇన్చార్జి ఆర్కే రోజాను మొవ్వ మండల వైసీపీ నాయకులు కలిసి పుష్ప గుచ్ఛాన్నందించి అభినందించారు. కైలే రమేష్, గూడపాటి నవీన్, గొర్రుముచ్చు రాజేష్ తదితరులను పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పరిచయం చేశారు.

ప్రజలతో స్నేహభావంగా మెలగాలి

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ పట్టణంలో పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఏసీపీ జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసుతో సమావేశమయ్యారు. ప్రజలతో స్నేహభావంతో మెలగాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఆయన తెలిపారు. పోలీసులు డ్యూటీ విషయంలో నిబద్ధత అంకిత భావంతో పనిచేయాలని విధివిధానాలపై సూచనలు చేశారు. సీఐ హనీష్, ఎస్సైలు పండు దొర, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **IBJUR REHMAN MOHAMMED** (Old name), **S/o. Ayub Mohammed** resident of FF-1, Ashiq towers, Sattar Colony, yenamalakuduru, Vijayawada (Rural), Krishna District. AP. 520007. I Changed My name to **HIBJUR REHMAN MOHAMMED** (New Name). Henceforth, I will be known as **HIBJUR REHMAN MOHAMMED**

ఎంఈఓ-1గా శ్యామసుందర్రావు

విశాలాంధ్ర-గంపలగూడెం: విద్యార్థులకు విద్య నేర్పించడంలో ఉపాధ్యాయులు చాలా జాగ్రత్తలు పాటించాలని గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి-1 ఏ శ్యామ్ సుందర్ రావ్ అన్నారు. శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ-1 గా ఏ శ్యాంసుందర్రావు పదవి బాధ్యతలు స్వీకరించారు.

నిత్యవసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలి

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైందనీ, తక్షణమే పెరిగిన నిత్యవసర వస్తువు ధరలు వెంటనే తగ్గించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు, నగర సహాయ కార్యదర్శి గుంజ క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ 37, 53వ డివిజన్ ప్రథమ మహాసభ లెనిన్ భవన్ నందు కే. జాన్సన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఏఐవైఎఫ్ విజయవాడ మాజీ అధ్యక్షులు కొట్టు రమణ, డివిజన్ కార్యదర్శి రాచాకుల. శ్రీనివాస్ , మహిళా సమైక్య కార్యదర్శి బంక ఝాన్సీ లక్ష్మి మాట్లాడారు. అనంతరం కొత్త కమిటీని ఎంపిక చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా కే.జాన్సన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కే. జనార్దన్, కార్యదర్శి బి. శివకృష్ణ, సహాయ కార్యదర్శి పి. రూపేష్ కుమార్, కోశాధికారి ఆర్. నరేంద్ర కమిటీ సభ్యులు వి.జ్యోతి,ఎల్. గీత ఎన్నిక చేయడం జరిగింది.

కౌలురైతు దారుణహత్య

విశాలాంధ్ర- (ఉయ్యూరు): కృష్ణాజిల్లా ఉయ్యూరులో శుక్రవారం కౌలు రైతు దారుణ హత్యకు గురయ్యాడు. మండలంలోని నాగన్నగూడెం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. గురజాడ గ్రామానికి చెందిన జంపాన జ్ఞానేశ్వరరావు(47) కౌలు రైతుగా వ్యవసాయం చేస్తుంటాడు. జ్ఞానేశ్వరరావు పొలం పనులు చేసుకుంటుండంగా ఉయ్యూరుకు చెందిన ఓ మైనర్ అతడి పై కత్తితో హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ఈడుపుగల్లు మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఉయ్యూరు: వ్యవసాయ కార్మిక సంఘం 23వ మహాసభను ఆగస్టు 12న కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లులో నిర్వహించనున్నట్టు కృష్ణాజిల్లా సీపీఐ ఇన్చార్జి కార్యదర్శి టీ తాతయ్య అన్నారు. శుక్రవారం కంకిపాడులోని సీపీఐ కార్యాల యంలో సీనియర్ నేత మేరుగు విజయకుమార్ అధ్యక్షతన జరిగిన కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సబ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లాలోని ఏడు మండలాల నుంచి పార్టీ శ్రేణులు, రైతులు పెద్దఎత్తున హాజరయ్యేలా నేతలు సహకరించాలన్నారు. సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, కృష్ణా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నేతలు విజయరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రేపు ఎన్ఎస్ఎం గోల్డెన్ జూబ్లీ రన్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: విజయవాడలోని పటమటలో ఉన్న నల్లూరివారి సెయింట్ మాథ్యూస్ (ఎన్ఎస్ఎం) పబ్లిక్ స్కూల్ స్వర్ణోత్సవ వేడుకల సంవత్సరం (50 సంవత్సరాలు)లో భాగంగా ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం నుండి ఎన్ఎస్ఎం వరకు ఎన్ఎస్ఎం గోల్డెన్ జూబ్లీ రన్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పటమటలోని పాఠశాల ఆవరణలో ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ నల్లూరి వెంకట జగదీష్ తన సహచరులు, పాఠశాల యాజమాన్యంతో కలిసి గోల్డెన్ జూబ్లీ రన్ జెర్సీలను విడుదల చేశారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన కృష్ణా జిల్లా,విజయవాడ రూరల్, గొల్లపూడి, యస్.యస్.ఓ.కాలనీ,సాయి ఎన్క్లేవ్ బిల్డ్,3వ అంతస్తు, ఫ్లాట్ నెం:302 కాపురస్తులు లోయ విజయలక్ష్మి,W/o.వి.వి.శశి కుమార్ గారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునదేమనగా, నాక్లయింటు తన ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం:2681/1999తో పాటు మరికొన్ని డాక్యుమెంట్లను తీసుకోని ది:06-06-2023 పనినిమిత్తము వెళ్ళుచూ, విజయవాడ రూరల్,గొల్లపూడి సెంటరులో జిరాక్స్‌కు వెళ్లిన క్రమంలో పోగొట్టుకోవడం జరిగింది. కావున సదరు ఒరిజినల్ విక్రయ దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకు గానీ,నా క్లయింటుకు గానీ అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుగాక సదరు దస్తావేజును ఎవరైనా అక్రమ లబ్ధి కొరకు ఉపయోగించిన యెడల నాక్లయింట్ తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులవుదురని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: విశాఖపట్టణం డి॥, భీమునిపట్నం(మం), కాపులుప్పాడ గ్రామ సర్వే నెం.312లోని కాపులుప్పాడ లే-అవుట్ తాలూకా ప్లాట్ నెం.బి286లో చ.గ.375లు స్థలమునకు హద్దులు. తూర్పు: ప్లాట్ నెం.బి293, అ.45లు, దక్షిణం: ప్లాట్ నెం.బి285, అ.75లు, పడమర: అ.40లు వెడల్పుగల రోడ్డు, అ.45లు, ఉత్తరం: ప్లాట్ నెం.బి.287, అ.75లు.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ. తేది: 14-07-2023

మహారాజశ్రీ విజయవాడ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
ఐ.పి. నెం.53/2021

బిట్వీన్:
మందపాకల రాజరాజేశ్వరి మరియు ఇతరులు ... పిటీషనర్స్
మరియు
పాలపర్తి రాజశేఖర్ మరియు 15 మంది వగైరాలు ... రెస్పాండెంట్స్

1. పి. వెంకటేశ్వరరావు, కేరాఫ్ సూర్య ఫ్యాషన్స్, డి.నెం.21-3-18, గవర్నమెంట్ ప్రెస్ వద్ద, భగత్‌సింగ్ రోడ్డు, ముత్యాలంపాడు, విజయవాడ. -3వ రెస్పాండెంట్
2. దాసరి మల్లికార్జునరావు, ప్రొప్రయిటర్, సుమంత్ రియల్ ఎస్టేట్, 7వ వీధి, సాయిబాబు గుడి దగ్గర, రామలింగేశ్వరపేట, విజయవాడ. -9వ రెస్పాండెంట్
3. శ్రీనివాస రెడ్డి, నివాసం: 25-6-2/ఏ, సి.ఎస్.ఆర్. రోడ్డు, గాంధీనగర్, విజయవాడ. -12వ రెస్పాండెంట్

పైన తెలిపిన దావా నందు పై ప్రతివాదుల హాజరు నిమిత్తం కోర్టు వారు దావాను ది.04-08-2023వ తేదీకు వాయిదా వేసియున్నారు. కావున సదరు పై ప్రతివాదులు పై తేదీ నందు ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టుకు హాజరు కావలెను. లేనిచో సదరు కోర్టువారు పై ప్రతి వాదులకు వ్యతిరేకంగా కేసును తీర్మానించెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
అనగాని దుర్గారావు, అడ్వకేట్, విజయవాడ

ప్రకటన
మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA No: 04/2022; EA No: 95/2022; EA No; 97/2022; & EA No: 98/2022; in EP No: 21/2013 in OS No. 881/2013

Between:
గుంజా నాగశేషు మరియు వగైరాలు - పిటీషనర్లు మరియు DHRలు
మరియు
వై. మధుసూధన రావు మరియు వగైరాలు - రెస్పాండెంట్స్ మరియు JDRలు

టు,
2. గుంజ (యజ్జల) నాగ వెంకట శేషు బాబు, తండ్రి దివంగత శ్రీనివాసరావు, హిందూ వయస్సు సుమారు 36 సంవత్సరాలు, డోర్.నం. 69-4-5, అంబేద్కర్ నగర్, ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ వెనుక, పటమట, విజయవాడ, కృష్ణా జిల్లా.
9. గుంజ (యజ్జల) జోసెమేరీ, తండ్రి లేట్ గుంజ (యజ్జల) మోహన్ రాజీవ్ గాంధీ, హిందూ, వయస్సు సుమారు 32 సంవత్సరాలు, R/o. D.No.69-4-5బి, అంబేద్కర్ నగర్, ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ వెనుక, పటమట, విజయవాడ.
10. గుంజ (యజ్జల) మధు పల్లవి, D/o. లేట్ గుంజ (యజ్జల) మోహన్ రాజీవ్ గాంధీ, హిందూ, సుమారు 3 సంవత్సరాల వయస్సు, మైనర్ కావున ఆమె ప్రతినిధి తల్లి మరియు సహజ సంరక్షకురాలు అయిన గుంజ జోస్మేరీ.

పై నంబరు పిటీషన్‌లో కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ముట్టనందున మరియు మీరు నోటీసులను ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున మీ నోటీసు నిమిత్తము కోరువారు తేది. 21.07.2023న వాయిదా వేసినారు. తేది. 21.07.2023న ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గాని హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియచేయగలరు. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.
వాయిదా తేది. 21.07.2023.
(కోర్టువారి అనుమతితో)
జె.వి.రమణ, న్యాయవాది, విజయవాడ.
స్థలం: విజయవాడ, తేది: 10.07.2023

ప్రకటన
విజయవాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు 5వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
IA No.307/2023 in O.S No. 1028/2022

Between:
పలివేటి శ్రీధర్ - పిటీషనర్
మరియు
మెస్సెర్స్ S.M. కన్‌స్ట్రక్షన్స్, యొక్క ప్రొప్రైట్రిక్స్ గోపిదేశి గారి వగైరాలు - రెస్పాండెంట్స్

టు,
1. M/s. S.M. కన్‌స్ట్రక్షన్స్, దాని ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి గోపిదేసి గౌరి, W/o. శివ ప్రసాద్, ఫ్లాట్ నెం.SF-2, సాయి రమ్య నివాస్, కోనేరువారి వీధి, పటమట, విజయవాడ-520010, ఎన్టీఆర్ జిల్లా.
2. శ్రీమతి గోపిదేసి గౌరి, W/o.శివ ప్రసాద్, హిందూ, పెంట్‌హౌస్, సాయి రమ్య హైట్స్, డోర్ నెం: 56-2-3/4, చలసాని రామ బ్రహ్మం సెయింట్, పటమట, విజయవాడ - 520010, ఎన్టీఆర్ జిల్లా.
3. శ్రీమతి బట్టిప్రోలు సౌజన్య, W/o. శ్రీ వరాహగిరి రాజశేఖర్, ఆమె డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ GPA హోల్డర్ M/s. S.M.కన్‌స్ట్రక్షన్స్, యొక్క ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి గోపిదేసి గౌరి, W/o. శివ ప్రసాద్, ఫ్లాట్ నెం.SF-2, సాయి రమ్య నివాస్, కోనేరువారి వీధి, పటమట, విజయవాడ-520010, ఎన్టీఆర్ జిల్లా.

పై నంబరు పిటిషన్‌లో కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ముట్టనందున మరియు మీరు నోటీసులను ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున మీ నోటీసు నిమిత్తము కోరువారు తేది. 24.07.2023న వాయిదా వేసినారు. తేది. 24.07.2023న ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గాని హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియచేయగలరు. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.
వాయిదా తేది. 24.07.2023.
(కోర్టువారి అనుమతితో)
జె.వి.రమణ, న్యాయవాది, విజయవాడ.
స్థలం: విజయవాడ, తేది: 08.07.2023

ప్రకటన
విజయవాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు 5వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
O.S No. 1028/2022

Between:
పలివేటి శ్రీధర్ - వాది
మరియు
మెస్సెర్స్ S.M. కన్‌స్ట్రక్షన్స్, యొక్క ప్రొప్రైట్రిక్స్ గోపిదేశి గారి వగైరాలు - ప్రతివాది

టు,
1. M/s. S.M. కన్‌స్ట్రక్షన్స్, దాని ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి గోపిదేసి గౌరి, W/o. శివ ప్రసాద్, ఫ్లాట్ నెం.SF-2, సాయి రమ్య నివాస్, కోనేరువారి వీధి, పటమట, విజయవాడ-520010, ఎన్టీఆర్ జిల్లా.
2. శ్రీమతి గోపిదేసి గౌరి, W/o.శివ ప్రసాద్, హిందూ, పెంట్‌హౌస్, సాయి రమ్య హైట్స్, డోర్ నెం: 56-2-3/4, చలసాని రామ బ్రహ్మం సెయింట్, పటమట, విజయవాడ - 520010, ఎన్టీఆర్ జిల్లా.
3. శ్రీమతి బట్టిప్రోలు సౌజన్య, W/o. శ్రీ వరాహగిరి రాజశేఖర్, ఆమె డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ GPA హోల్డర్ M/s. S.M.కన్‌స్ట్రక్షన్స్, యొక్క ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి గోపిదేసి గౌరి, W/o. శివ ప్రసాద్, ఫ్లాట్ నెం.SF-2, సాయి రమ్య నివాస్, కోనేరువారి వీధి, పటమట, విజయవాడ-520010, ఎన్టీఆర్ జిల్లా.

పై నంబరు పిటిషన్‌లో కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ముట్టనందున మరియు మీరు నోటీసులను ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున మీ నోటీసు నిమిత్తము కోరువారు తేది. 24.07.2023న వాయిదా వేసినారు. తేది. 24.07.2023న ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గాని హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియచేయగలరు. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.
వాయిదా తేది. 24.07.2023.
(కోర్టువారి అనుమతితో)
జె.వి.రమణ, న్యాయవాది, విజయవాడ.
స్థలం: విజయవాడ, తేది: 08.07.2023

ప్రకటన
విజయవాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు 5వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
IA No.312/2023 in O.S No. 1029/2022

Between:
పలివేటి శ్రీధర్ - పిటీషనర్
మరియు
మెస్సెర్స్ S.M. కన్‌స్ట్రక్షన్స్, యొక్క ప్రొప్రైట్రిక్స్ గోపిదేశి గారి వగైరాలు - రెస్పాండెంట్స్

టు,
1. M/s. S.M. కన్‌స్ట్రక్షన్స్, దాని ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి గోపిదేసి గౌరి, W/o. శివ ప్రసాద్, ఫ్లాట్ నెం.SF-2, సాయి రమ్య నివాస్, కోనేరువారి వీధి, పటమట, విజయవాడ-520010, ఎన్టీఆర్ జిల్లా.
2. శ్రీమతి గోపిదేసి గౌరి, W/o.శివ ప్రసాద్, హిందూ, పెంట్‌హౌస్, సాయి రమ్య హైట్స్, డోర్ నెం: 56-2-3/4, చలసాని రామ బ్రహ్మం సెయింట్, పటమట, విజయవాడ - 520010, ఎన్టీఆర్ జిల్లా.
3. శ్రీమతి బట్టిప్రోలు సౌజన్య, W/o. శ్రీ వరాహగిరి రాజశేఖర్, ఆమె డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ GPA హోల్డర్ M/s. S.M.కన్‌స్ట్రక్షన్స్, యొక్క ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి గోపిదేసి గౌరి, W/o. శివ ప్రసాద్, ఫ్లాట్ నెం.SF-2, సాయి రమ్య నివాస్, కోనేరువారి వీధి, పటమట, విజయవాడ-520010, ఎన్టీఆర్ జిల్లా.

పై నంబరు పిటిషన్‌లో కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ముట్టనందున మరియు మీరు నోటీసులను ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున మీ నోటీసు నిమిత్తము కోరువారు తేది. 24.07.2023న వాయిదా వేసినారు. తేది. 24.07.2023న ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గాని హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియచేయగలరు. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.
వాయిదా తేది. 24.07.2023.
(కోర్టువారి అనుమతితో)
జె.వి.రమణ, న్యాయవాది, విజయవాడ.
స్థలం: విజయవాడ, తేది: 08.07.2023

ప్రకటన
విజయవాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు 5వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
O.S No. 1029/2022

Between:
పలివేటి శ్రీధర్ - వాది
మరియు
మెస్సెర్స్ S.M. కన్‌స్ట్రక్షన్స్, యొక్క ప్రొప్రైట్రిక్స్ గోపిదేశి గారి వగైరాలు - ప్రతివాది

టు,
1. M/s. S.M. కన్‌స్ట్రక్షన్స్, దాని ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి గోపిదేసి గౌరి, W/o. శివ ప్రసాద్, ఫ్లాట్ నెం.SF-2, సాయి రమ్య నివాస్, కోనేరువారి వీధి, పటమట, విజయవాడ-520010, ఎన్టీఆర్ జిల్లా.
2. శ్రీమతి గోపిదేసి గౌరి, W/o.శివ ప్రసాద్, హిందూ, పెంట్‌హౌస్, సాయి రమ్య హైట్స్, డోర్ నెం: 56-2-3/4, చలసాని రామ బ్రహ్మం సెయింట్, పటమట, విజయవాడ - 520010, ఎన్టీఆర్ జిల్లా.
3. శ్రీమతి బట్టిప్రోలు సౌజన్య, W/o. శ్రీ వరాహగిరి రాజశేఖర్, ఆమె డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ GPA హోల్డర్ M/s. S.M.కన్‌స్ట్రక్షన్స్, యొక్క ప్రొప్రైట్రిక్స్ శ్రీమతి గోపిదేసి గౌరి, W/o. శివ ప్రసాద్, ఫ్లాట్ నెం.SF-2, సాయి రమ్య నివాస్, కోనేరువారి వీధి, పటమట, విజయవాడ-520010, ఎన్టీఆర్ జిల్లా.

పై నంబరు పిటిషన్‌లో కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ముట్టనందున మరియు మీరు నోటీసులను ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున మీ నోటీసు నిమిత్తము కోరువారు తేది. 24.07.2023న వాయిదా వేసినారు. తేది. 24.07.2023న ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గాని హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియచేయగలరు. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడునని తెలియచేయడమైనది.
వాయిదా తేది. 24.07.2023.
(కోర్టువారి అనుమతితో)
జె.వి.రమణ, న్యాయవాది, విజయవాడ.
స్థలం: విజయవాడ, తేది: 08.07.2023

డంపింగ్ యార్డ్ తరలించాలని కోరుతూ నేడు సీపీఐ సంతకాల సేకరణ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: స్థానిక ముక్త్యాల రోడ్డులో విలియంపేట సమీపంలో ప్రజల అనారోగ్యానికి గుదిబండలా ఉన్న మున్సిపాలిటీ చెత్త డంపింగ్ యార్డ్‌ను యుద్ధప్రాతి పదికన తరలించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు సంతకాల సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జగ్గయ్యపేట నియోజక వర్గ సహాయ కార్యదర్శి అంబోజి శివాజి, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ హాజరవుతారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఆటోవర్కర్స్ యూనియన్‌నేత కృష్ణ మృతి

విశాలాంధ్ర-విజయవాడ: పెనమలూరు నియోజకవర్గ తాడిగడప గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆటో వర్కర్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం)లో పని చేస్తున్న కృష్ణ అనారోగ్య కారణాలతో శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సీపీఐ పెనమలూరు నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు తాడిగడప వెళ్లి కృష్ణ భౌతికాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. నరసింహారావుతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జోజిబాబు, కోశాధికారి మహేష్ బాబు, శివ, నరసింహారావు, శ్రీను, వి.బుజ్జి బాబు తదితరులు శ్రద్ధాంజలి ఘటించి కృష్ణ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

బాలిక కనిపించడం లేదంటూ ఫిర్యాదు

విశాలాంధ్ర-వీరులపాడు: ఈనెల 12 నుంచి మైనర్ (16) కనిపించడం లేదని బాలిక చిన్నాన్న ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహాలక్ష్ముడు తెలిపారు. డీసీపీ జనార్దన్ నాయుడు, సీఐ నాగేంద్ర కుమార్ శనివారం పోలీస్ స్టేషన్‌లో విచారణ నిర్వహించారు

కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతి ప్రాంత లేఅవుట్లలో గృహ నిర్మాణాలను చేపట్టేందుకు కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉండాలని హౌసింగ్ కార్పొరేషన్ జేఎండీ ఎం.శివప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. సీఆర్‌డీఏ పరిధిలో పేదలకు కేటాయించిన లేఅవుట్లలో గృహ నిర్మాణాలను చేపట్టేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్లతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ జెఎండీ, కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ సమావేశం నిర్వహించారు. జేసీ డాక్టర్ పీ.సంపత్‌కుమార్, వీఎంసీ అడిషనల్ కమీషనర్ సత్యవతి, అమిత వెంచర్స్, సతీష్ కనస్ట్రక్షన్స్, జెఎస్ఆర్ కనస్ట్రక్షన్స్, అంజనా కనస్ట్రక్షన్స్, కాంట్రాక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, బాస్కర్‌రెడ్డి, సందీప్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): రైలు నుండి జారీ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఏడుకొండలు తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం తెల్లవారుజామున పాతరాజరాజేశ్వరపేట వద్ద ఉన్న ఎర్రకట్ట రైల్వేబ్రిడ్జి కింద సుమారు 45 నుండి 50 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారీ పడి మృతి చెందాడు. మృతుడు 5.6 అడుగులు ఎత్తుతో ఛాయ రంగు కోల ముఖం కలిగి లావుగా ఉన్నాడు. శరీరంపై ఫుల్‌హ్యాండ్ తెలుపు రంగు చొక్కా, బ్లూ రంగు లుంగీపై తెల్లని చుక్కలు ఉన్నాయి. వివరాలు తెలిసినట్లయితే రైల్వే పోలీస్‌స్టేషన్‌లో గాని, 9440627544,0866-2576006 సంప్రదించాలని కోరారు.

విధ్వంస పాలన అరికట్టేందుకే మహాశక్తి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): నాలుగేళ్ళుగా రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంస, అరాచక పాలను అరికట్టేందుకే మహాశక్తి కార్యక్రమం నిర్వహిస్తున్నారని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగే మహాశక్తి ప్రారంభ కార్యక్రమానికి తూర్పు నియోజక వర్గంలోని కృష్ణలంక 20వ డివిజన్ నుంచి శుక్రవారం బయలుదేరిన బస్సుకు ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల నుంచి మహాశక్తి ర్యాలీలు వస్తున్నాయన్నారు. దీనిలో భాగంగా మహిళలు తూర్పు నియోజక వర్గం నుంచి వందలాది మంది పాల్గొన్నారని తెలిపారు. తమ పిల్లలను గంజాయి లాంటి మత్తు మందు నుంచి కాపాడుకునేందుకు మహిళలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కే.నాగమణి, ఆర్.రంగమ్మ, ఎం.చిన్నతల్లి, ఎ.కరుణకుమారి, ఎస్‌కే.షకీలా, ఎం.కుమారి, ఎం.సూర్యకుమారి, టి.లక్ష్మిప్రసన్న, షేక్ ఆమీనా పాల్గొన్నారు.

ఆస్టర్‌తో రమేష్ హాస్పటల్ భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ(లబ్బీపేట): భారత్, గల్ఫ్ దేశాల్లో 32కు పైగా హాస్పిటల్స్, 127 క్లినిక్‌లు, 521 ఫార్మసీలు, 205ల్యాబ్‌లు 30 వేలకు పైగా ఉద్యోగులతో ఇంటిగ్రేటెడ్ హెల్త్ కేర్ సర్వీసులు అందిస్తున్న ప్రముఖ బహుళ జాతి ఆరోగ్య సంరక్షణ సంస్థ ఆస్టర్ డీఎం హెల్త్ కేర్, ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యమైన హెల్త్ కేర్ సర్వీసులను అందిస్తున్న రమేష్ హాస్పిటల్స్ ప్రజలకు సమగ్రమైన ఆరోగ్య సంరక్షణ అందించే క్రమంలో భాగంగా 2016 వ సంవత్సరం నుంచి కలిసి పనిచేయడం ప్రారంభించాయనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పోతినేని రమేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వారి భాగస్వామ్య సహకారంతో ఆరోగ్య సంరక్షణలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఒక బహుళ జాతి సంస్థగా తమ సంస్థ రూపాంతరం చెందిందన్నారు. అదేవిధంగా భారతదేశంలో వైద్య సేవలు అందిస్తున్న ఆస్టర్ నెట్ వర్క్ హాస్పిటల్స్‌లో అత్యంత నైపుణ్యం కలిగిన వైద్య బృందం సహకారంతో రోబోటిక్ సర్జరీలు,గుండె,లివర్ అవయవ మార్పిడి, క్యాన్సర్ వైద్య చికిత్సను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు తెలియజేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చైర్మన్ ఎం.ఎస్.రామ్మోహనరావు, ఆస్టర్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సునీల్ కుమార్, రీజినల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవానంద్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సీఆర్ఎస్ఈ సమావేశాలు ప్రారంభం

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపులో జాతీయస్థాయి సీఆర్ఎస్ఈ (ఫ్రైట్)ల సమావేశాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రైల్వే బోర్డు ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (డబ్ల్యూ అండ్ డీ) ఎ.కె.చంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైల్వే బోర్డుకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో సరకు రవాణా టార్గెట్ 2024 కు మిలియన్ మెట్రిక్ టన్నులు సాధించే దిశగా రైల్వే యొక్క పురోగతి, వ్యాగన్ల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలపై కూలంకుషంగా చర్చించారు. ఇందులో భాగంగా సాంకేతిక మరియు యాంత్రిక ప్రగతిని పరిశీలించారు.